మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 9.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 65 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## రూపాయీ.. జర భద్రం



- రిజర్వ్ బ్యాంకుకే దడ పుట్టిస్తున్న దేశీయ కరెన్సీ
- రూపీకి పోటీగా ట్రేడింగ్ పొజిషన్లు పెంచుకోవద్దు
- బ్యాంకులపై ఆర్బీఐ ఒత్తిడి › 10

## నీరజత చోప్రా



- పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు సిల్వర్ మెడల్
- జావెలిన్‌త్రోలో 89.45 మీటర్లతో రెండో స్థానం

› 11



**మల్లన్నసాగర్‌లో కాళేశ్వర పరవళ్లు** కాళేశ్వర జలాలతో కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్ నింపాలంటూ బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ ప్రాజెక్టులోకి గోదావరి పరవళ్లు మొదలయ్యాయి. గురువారం తుక్కాపూర్ పంప్‌హౌస్ నుంచి నాలుగు పంపులను ఆన్‌చేసి నీటిని ఎత్తిపోస్తున్నారు.

## ఇద్దరు ఆటోడ్రైవర్ల బలవన్మరణం

- ఉచిత బస్సుతో గిరాకీ లేక, కిస్తీలు చెల్లించలేక మనస్తాపం › 5
- మేడ్చల్, కామారెడ్డి జిల్లాల్లో ఘటనలు
- కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదు
- టీఏటీయూ అధ్యక్షుడు మారయ్య

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- మూడెకరాలున్నా అమ్ముకోలేని స్థితిలో ఉరేసుకుని బలవన్మరణం
- నిజామాబాద్ జిల్లాలో ఘటన › 5

# ఆస్తిపన్ను మోత మోగుడే!

## జీహెచ్‌ఎంసీ చేపడుతున్న జీఐఎస్ సర్వే మతలబు ఇదే

- గత ప్రభుత్వ హయాంలోనే తెరపైకి వచ్చిన ప్రతిపాదన
- పేద, మధ్యతరగతిపై అదనపు భారం వద్దని తిరస్కరణ
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ తెరపైకి ప్రతిపాదన
- మరో 3 వేల కోట్ల పన్ను లక్ష్యంగా సర్కార్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/సిటీబ్యూరో, ఆగస్టు 8 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తుల నుంచి వాటి కొలతల ప్రకారం పూర్తి పన్ను వసూలుకు రంగం సిద్ధమవుతున్నది. ఇప్పటివరకు తమ ఆస్తులను సెల్ఫ్ అసెస్‌మెంట్ (స్వీయ మదింపు) చేసుకొని పన్ను చెల్లిస్తున్న ఇండ్ల యజమానులు ఇకపై జీహెచ్‌ఎంసీ నిర్ణయించే మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుంది. ఇందుకోసం నగరంలో జీఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం) సర్వే చేపట్టినట్టు తెలుస్తున్నది. ఇది కార్యరూపం దాలిస్తే హైదరాబాద్ మహానగరవాసులు అదనంగా మరో రూ.3000 కోట్లు చెల్లించాల్సి వస్తుంది. ఆస్తి పన్ను పెంపుదల ఉండదని హైదరాబాద్‌ను దేశంలో రోల్‌మాడల్‌గా నిలిపేందుకే ఈ సర్వే జరుపుతున్నామని అధికారులు చెప్తున్నప్పటికీ, దాని మర్మం ఆస్తి పన్నుల వసూళ్లను › 8వ పేజీలో



జీహెచ్‌ఎంసీ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా చేపట్టిన జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సర్వేలో భవనాల వారీగా ఇలా మ్యాపింగ్, మార్కింగ్ చేస్తారు. టెక్నాలజీ సాయంతో డ్రోన్ ద్వారా ప్రతి నిర్మాణాన్ని కొలతలతో సహా లెక్కిస్తారు. గూగుల్ స్ట్రీట్‌మ్యాప్ ద్వారా ఎన్ని అంతస్తులనేది నిర్ధారిస్తారు. తర్వాత అన్నింటికీ కలిపి ఆస్తిపన్ను లెక్కగట్టి బిల్లు పంపిస్తారు.



## మా ఇంట్ల చెత్తనే తీసుకుపోతలేరు

- ఇంటికి చెత్త బండి కూడా రావటం లేదు
- రోజువారీ చెత్త సేకరణ సరిగా లేదు
- మేమూ ఇబ్బందులు పడుతున్నం › 8
- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి

గ్రేటర్ హైదరాబాద్‌లో ఇంటింటి చెత్త సేకరణ నిర్వహణ సరిగా లేదు. రోజూవారీగా చెత్తను సేకరించటం లేదు. మా ఇంటికి సైతం చెత్తబండి రావటం లేదు. దాంతో మేమూ ఇబ్బందులు పడుతున్నాం.

*- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి*




